




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 27 ఆగష్టు 2025


### దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రజలకు సాండ్ బజార్ నుండి

# ఇసుక సరఫరా

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇసుకను అందించటమే లక్ష్యంగా సాండ్ బజార్ ల ఏర్పాటు .**

**సాండ్ బజార్ ప్రారంభోత్సవం ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....సంగారెడ్డి జిల్లా పరిధిలో,ఆందోల్ నియోజకవర్గం లో, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగుపేట %-% జోగిపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన ఇసుకను సరసమైన ధరలో అందించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యం. దళారుల బెడద లేకుండా, పారదర్శక పద్ధతిలో, నేరుగా ప్రజలకు ఇసుక అందించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .ఇసుక తరలింపు వాహనాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో సాండ్ బజార్లు,ఆందోల్ నియోజకవర్గం సహా జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో ఒక సాండ్

మిగతా 2 లో..

## మట్టి గణపతిలను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా మతసామరస్యాలకు ప్రతీకగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు సూచించారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహకారంతో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో మెదక్ కలెక్టరేట్ లో 2000 వేల ఉచిత మట్టి గణపతుల కలెక్టర్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ కలెక్టరేట్లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి, జర్నలిస్టులకు, ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి ప్రాముఖ్యతను వివరిస్తూ వినాయక మండప నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు సలహాలు అందించారు.

సర్వ విఘ్నాలకు అధిపతి వినాయకుడని వినాయక చవితి పండుగను ప్రజలందరూ అత్యంత భక్తి పారవశ్యంతో జరుపుకోవాలని ఉద్దేశంతో జిల్లా పాలన యంత్రాంగం

వ టి ష్ట

ఏర్పాట్లు

మిగతా 2 లో..

### 78 ఏళ్లయిన మారని

# బతుకులు

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్.....**

తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామం చేస్తున్నారు పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం



మిగతా 2 లో..

## ప్రహరీ కూల్చివేత

**కోట్లు విలువైన పార్కు స్థలం కబ్జా నుంచి విడిపించిన పంచాయతీ అధికారులు**



**సూర్య కథనానికి స్పందన**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ శివారులో గ్రామపంచాయతీకి కేటాయించిన 10% పార్కు స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు

అ ( క్ర వ ు ం గా

ఆక్రమించుకున్నారని

మిగతా 2 లో..

### పేద ప్రజలకు మెరుగైన

# వైద్యం అందించాలి

**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి..**

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్**



:పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కే హైమావతి హెచ్చరించారు.మంగళవారం నారాయణరావు పేట మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి మెడికల్ ఆఫీసర్ బాపు రెడ్డి లీవ్ లో ఉన్నట్లు తెలపగా, డి ఎం అండ్ ఎచ్ ఓ తో ఫోన్ మాట్లాడి తెలుసుకున్నారు. ఇతర సిబ్బంది చింతమడక లో, చిన్నగుండ వెల్లి గ్రామాలలో ఉన్నారని, సూపర్వైజర్ ఫీల్డ్ కి వెళ్లారని తెలుపగా, ఆమె కు కలెక్టర్ వీడియో కాల్ చేయగా, ఇప్పుడే ఫీల్డ్ కు వెళ్తున్నానని చెప్పడంతో, ఉదయం 10.30 కావస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి వెళ్లకుండా నిర్లక్ష్యం వహించినందుకు అటెండెన్స్ రిజిస్టర్ లో ఆబ్సెంట్ వేసి, జీతం కట్ చెయ్యాలని డిఎంఎచ్ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రతి ఇంట్లో నీటి నిల్వలు ఉండకుండా, అధికారులు తెలిపిన సూచనలు పాటించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇళ్ల లబ్ధిదారులైన

మిగతా 2 లో..

# దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రజలకు సాండ్ బజార్ నుండి ఇసుక సరఫరా

(మొదటి పేజీ తరువాయి..)

బజార్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని వలన ప్రజలు తక్కువ దూరంలోనే అవసరమైన ఇసుకను సులభంగా పొందగలరని ఆయన పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.సంగారెడ్డి జిల్లాలో సహజసిద్ధమైన ఇసుక రీచ్‌లు లేవు. ఈ కారణంగా ఇక్కడి ప్రజలు ఇప్పటివరకు అధిక ధరలకు, మధ్యవర్తుల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది.ఇకపై లబ్ధిదారులు, గృహనిర్మాణదారులు తక్కువ ధరలో, నాణ్యమైన ఇసుకను ఈ బజార్ల ద్వారా పొందవచ్చని మంత్రి తెలిపారు.ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారుసాండ్ దళారుల బెడదను పూర్తిగా అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఇసుక సరఫరా ప్రక్రియలో ఎవరైనా దళారుల మాదిరిగా వ్యవహరించినా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైనింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, హౌసింగ్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో ఇసుక కొరత సమస్య రాకూడదు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి కావలసినంత ఇసుక సాండ్ బజార్లలో నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని మంత్రి అధికారులను ఆదేశించారు.సాండ్ బజార్ల ఏర్పాటు వలన స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న కాంట్రాక్టర్లు, మేస్త్రీలు కూడా నాణ్యమైన ఇసుకను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు.ఇసుక సరఫరా ఆన్‌లైన్‌లోనూ పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా , జిల్లా అదనపు ( స్థానిక సంస్థలు)కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా. మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘుబాబు,జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , పిఎసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి , హౌసింగ్ , రెవిన్యూ , పోలీస్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

# మట్టి గణపతిలను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

(మొదటి పేజీ తరువాయి..)

చేసిందన్నారు.

పర్యావరణ పరిరక్షణకు టీవీ నాయకులను పూజించాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించి పకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరూ పైన ఉందని అన్నారు. రసాయన విగ్రహాలను చెరువులు కుంటలు వేయడం అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడం కాక నీరంతా కలుషితమవుతుందన్నారు. పర్యావరణ కలుషితం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మా టీవీ నాయకుల్ని పూజించాలని సందర్భంగా పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో పోలీసులు కంట్రోల్ బోర్డు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అని అన్నారు.

పారిశుధ్య నిర్వహణలో భాగంగా మండపాలు ఏర్పాటు చేయు ప్రదేశంలో తప్పనిసరిగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయవద్దని ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు అని అన్నారు.డీజేలకు అస్సలు అనుమతి లేదని రాత్రి 10గంటల తర్వాత మైక్ వాడొద్దు.

అన్నారు.ఏదైనా సమస్యలుంటే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1912 లేదా ఏఈ/లైన్మన్‌లను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 78 ఏళ్లయిన మారని బతుకులు

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నారు. స్వరాష్ట్రంలోనూ బైరాన్ పల్లి అమరుల త్యాగాలకు గుర్తింపు వస్తుందనే ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే అమరుల త్యాగాలకు గుర్తింపుగా స్మృతి వనామి ఏర్పాటు చేశారు. అయితే వారి కుటుంబాలకు ఇచ్చిన హామీ హామీలు గానే మిగిలిపోయాయని గ్రామస్తులు అంటున్నారు. స్వరాష్ట్రం ఏర్పడి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా సన్మానాలతో సరిపెడుతున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు. 118 మంది అమరులైన బైరాని పల్లి పై ఎందుకు వివక్ష చూపుతున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పెన్షన్ కోసం గల్లి నుంచి ఢిల్లీ లీడర్లతో అనేక ప్రయత్నాలు చేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బైరాన్ పల్లి ని పర్యాటక ప్రాంతంగా గుర్తించి సమరయోధులకు పెన్షన్లు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రహరీ కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి..)

ఆగస్టు 6న సూర్య పత్రికలో కథనం వెలువడింది. ఈ కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు వెంటనే చర్యల్లోకి దిగి ఆక్రమణపై నోటీసులు జారీ చేశారు.అయినా ఆక్రమణదారులు స్పందించకపోవడంతో డి.ఎల్.పి.ఓ. విచారణకు ఆదేశించారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి రఘువీర్ గౌడ్ తన సిబ్బందితో కలిసి పార్కు స్థలానికి చుట్టూ నిర్మించిన ప్రహరీని కూల్చివేసి, స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ "గ్రామపంచాయతీ భూములు, పార్కు స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. ప్రజలకు చెందాల్సిన స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టము" అని హెచ్చరించారు.గ్రామస్తులు పంచాయతీ చర్యలను స్వాగతిస్తూ, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించినందుకు సూర్య పత్రికకు ధన్యవాదాలు తెలిపారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

బిట్లా వజ్రవ్వ, బిట్లా కవిత, జనగాం స్వరూప ఇంటి నిర్మాణాలను పరిశీలించి, ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని, అధికారులు వచ్చి ఫోటో క్యాప్చర్ చేయగానే అతి త్వరలో నిధులు మీ అకౌంట్లో జమవుతాయని లబ్ధిదారులకు తెలిపారు.

## మండలంలో శాంతి భద్రత కోసం అధికారుల ప్రత్యేక సమావేశం...

**గుమ్మడిదల మేజర్ న్యూస్**

వినాయక చవితి మరియు మిలాద్ ఉన్, బి పండుగల, సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ , సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మరియు సూచనల గురించి గుమ్మడిదల రైతు వేదికలో శాంతి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ నయాముద్దీన్ మాట్లాడుతూ..శాంతి భద్రతల కోసం ప్రత్యేక పోలీస్ బలగాలు మండలంలో పర్యటిస్తారు.ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక బంధవస్తు ఏర్పాటు చేస్తాం. అల్లర్లు, అవాంఛనీయ, సంఘటనలు జరగకుండా, ఇంటిలిజెన్స్ విభాగం ద్వారా వ్యక్తుల కదలికలపై నిఘా నిరంతరం పర్యవేక్షిస్తాంపోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటల మానిటరింగ్ చేస్తున్నాం.నిమజ్జన గాట్ల వద్ద ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నాం,రాత్రిపూట పహార బలగాలు పెంపు, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా స్థానిక పెద్దలతో సమావేశం అయ్యాం, గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రజలంతా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఉమాదేవి, తహసిల్దార్ పరమేశం, ఎలక్ట్రిసిటీ ఏడి దుర్గాప్రసాద్, ఏఈ రవీందర్ రెడ్డి, అన్ని మతాలకు సంబంధించిన నిర్వాహకులు, పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుతంగా పండగలను జరుపుకోవాలి

**అందోల్ మేజర్ న్యూస్**



ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని జోగిపేట ఎస్ఐ పాండు గౌడ్ సూచించారు. మంగళవారం జోగిపేట పట్టణం లోని శ్రీ రామ గార్డెన్లో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిమజ్జనం రోజున ఊరేగింపు సమయంలో రద్దీ తక్కువ ఉండే సమయంలోనే తరలించాలని, తమ తమ విగ్రహాల ఎత్తును బట్టి ముందుగా రూట్ ను ఎంచుకోవాలన్నారు. నిమజ్జనం రోజున అనుభవం కలిగిన ట్రాక్టర్ డ్రైవర్లను నియమించుకోవాలని, చిన్నచిన్న వాహనాలలో భారీ వినాయకుడిని తరలించరాదన్నారు. నిమజ్జనం సమయంలో చిన్నారులను దూరంగా ఉంచాలని, చెరువుల వద్ద చిన్నారులకు తీసుకోపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ తీగలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలు శాఖలకు చెందిన అధికారులు, మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణి

**సంగారెడ్డి మెజర్ న్యూస్.**



సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ని పోతిరెడ్డి పల్లి కొత్లాపూర్ రోడ్డు పోతిరెడ్డి పల్లి హనుమాన్ మందిరం వద్ద సంగమేశ్వర ట్రేడర్స్ గడ్డం పాండురంగం రాష్ట్రీయ స్వయం సేవసంఘ్ శ్రీరామ్ శాఖ రుద్రారం శ్రీకాంత్ రెడ్డి , ,అరవింద్ గౌడ్ ,మనోజ్ కుమార్,అధ్వర్యం లో మట్టి వినాయక విగ్రహాల వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో పాల్గొన్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ వినాయక చవితి సందర్బంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణి చేయడం అభినందనీయం అని ఇలాంటి మట్టి విగ్రహాలు పంపిణి చేయడం వలన ఆధ్యాత్మిక సేవ తో పాటు, చెరువులు, కుంటలు, బావుల వద్ద పర్యావరణము రక్షించ బడుతుందని. ఇలాంటి పర్యావరణ హితం అయిన ప్రకృతిని కాపాడే కార్యక్రమలు ఎవరు చేసిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి మద్దతు ఇస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమలు ఆధ్యాత్మిక ఉద్యమం గా చేపట్టి జల వనరులు కాపాడాలని అన్నారు ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్ కార్యవర్గ సభ్యులు సాయి వరాల పోతిరెడ్డి పల్లి యువ నాయకులు దయాకర్ రెడ్డి నరేష్ కుమార్ మాధవరెడ్డి, తిరుమల్ రెడ్డి,రాజు, కిరణ్, రమేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సత్సం కార్యక్రమం ముగింపు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ సదశివాపేట వారిచే శ్రావణమాసం సందర్భంగా స్పర్శ వేది అనే పుస్తకం శివ శ్రీ నల్ల బసవరాజు గారు రచించిన దానిపై అనుదినము సత్సంగ్ లో చర్చించి ఈరోజు ముగింపు కార్యక్రమం చేశారు, ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, కోశాధికారి అమరాధి రాచన్న, సమాజ సభ్యులు , రమేష్, రవి, సురేష్ , శేఖర్, , సతీష్, , , షాబాద్ వీరన్న, విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్,మల్లేశం,,వైద్యనాథ్,నాగు,బసవరాజ్ అంజప్ప,సాయిబాబా,విట్టల్ రెడ్డి శ్రీనివాస్, శివ, వీరప్ప భద్రప్ప, అంజయ్య, బీమరావు మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు అనిమిశెట్టి అన్నపూర్ణ, కవిత, సావిత్రి, చంద్రకళ,అనురాధ సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## లోక కల్యాణర్థం భద్రాచలం వరకు పాదయాత్ర

**కొండాపూర్ మేజర్ న్యూస్**

చేసి తిరిగి వచ్చిన నెమలి కొండ వేణుమాధవ్ గారికి అనంత సాగర్ రామాలయం లో మాజీ ఎంపీటీసీ సద్గుణ, కాంగ్రెస్ నాయకులు గురురాజ్, అనిల్ కుమార్, మంజీర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. జైపాల్, టియుడబ్లుజె మండల్ నాయకుడు పొన్న. మహేష్ కుమార్ రామభక్తులు దయసాగర్, ప్రశాంత్, వీరేశం, పూజారి రాఘవేందర్ లు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చెయ్యాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా నంగునూరు తహశీల్దారుకు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు సూచన మేరకు నంగునూరు మండల బీజేపీ మండల అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, గంధం పరమేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి సతీష్, బీజేపీ నాయకులు రత్నాకర్ రెడ్డి, సతీష్ గౌడ్, నరేష్, రజనీకర్ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, కిశోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పారిశుధ్య సమస్య విపరీతంగా ఉందని తెలిపారు. వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మండలంలోని రహదారుల మరమ్మత్తుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకులాలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు మూత్రశాలలు లేక విద్యార్థులు ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. పాఠశాల, కళాశాలల్లో చదివే విద్యార్థులకు బస్సులు అందుబాటులో లేక వారి చదువుకు ఆటంకం కలుగుతోందని వాపోయారు. వెంటనే గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అని అన్నారు. నంగునూరు మండలంలోని రైతులు బోర్ల కింద వ్యవసాయం కొనసాగిస్తున్నారని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయినప్పుడు మరమ్మత్తుల కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తున్నదని తెలిపారు. సత్వరమే వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలా మంది రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, అర్హతలు కలిగిన వారిలో రుణమాఫీ కానీ రైతులు సగానికి పైగా ఉన్నారని తెలిపారు. రుణం ఉన్న ప్రతి రైతుకి రెండు లక్షల రుణమాఫీ అయ్యేలా చూడాలని కోరారు. యూరియా కొరత సమస్యను పరిష్కరించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ధర్మారంలో దొంగల బీభత్సం

## గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ టైర్ల చోరీ....

## పోలీసులకు ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ టైర్లు చోరీకి గురైన సంఘటన మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీకి అందించిన వాటర్ ట్యాంకర్ ద్వారా గ్రామంలో నాటిన చెట్లకు నీరు అందించి నర్సరీలో పెంచుతున్న మొక్కలకు నీరు పోసి సోమవారం నర్సరీలో వాటర్ ట్యాంక్ ను నిలిపి వచ్చినట్లు తెలిపారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ట్యాంకర్ కి ఉన్న రెండు డెస్క్ టైర్లు దొంగిలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి అశోక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే రెండుసార్లు పోలీస్ లు నిరాకరించి మూడవసారి సాయంత్రం సమయంలో వెళితే ఫిర్యాదు తీసుకున్నట్లు తెలిపారు. గతంలో స్మశాన వాటిక లోని సోలార్ బ్యాటరీలను సైతం దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలో దొంగతనాలు జరుగుతున్నప్పటికీ నిందితులను పట్టుకున్న దాఖలాలు లేవని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు పట్టించుకోని దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకొని దొంగతనాలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నిరుపేద కుటుంబానికి అంత్యక్రియలకు ఆర్థిక చేయూతనిచ్చిన త్రిషమ్మ

**టేక్మల్:సూర్య మేజర్ న్యూస్.**



టేక్మల్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామం పంచాయతీలోని పోగులవెంకటాపూర్ గ్రామానికి చెందిన యువజన నాయకులు సంద్రుగు మహేష్ తండ్రి సంద్రుగు చిన్న దుర్గయ్య ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని గతంలో రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్, దామోదర్ రాజనర్సింహ గారి తనయ త్రిషమ్మ గారు వారి కుటుంబానికి వైద్య ఖర్చులను చెల్లించి వారిని ఆదుకున్నారు. నేడు దుర్గయ్య మరణ వార్త తెలుసుకొని అంత్యక్రియలకు తక్షణ సహాయం గా 15000 రూపాయలు అందించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అండగా ఉంటామని త్రిషమ్మ తెలిపారు. ఫోన్ ద్వారా విషయం తెలపగానే తక్షణమే స్పందించి ఆర్థిక సాయం చేసిన త్రిష మేడం గారికి గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్ గౌడ్ , పీ ఏ సీ యస్ డైరెక్టర్ పాల్వంచ నరేందర్, సీనియర్ నాయకులు చాతగిరి కిష్టయ్య ,సర్వాణి లక్ష్మణ్, కొట్టి ప్రవీణ్ ,సీనియర్, ఎల్లంపల్లి మాజీ సర్పంచ్ రామయ్య ,గ్రామ కాంగ్రెస్ నాయకులు గోపాల్ గౌడ్ , శంకరయ్య, సంద్రు రాములు,ఈశ్వరయ్య, భాస్కర్, రాజు సురేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హిత గణేష్ ప్రతిమల తయారీ...

దుబ్బాక మేజర్ న్యూస్:



సి సి ఆర్ టి కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల తయారు చేయడం జరిగిందని ఈ కార్యక్రమం లో 180 మంది విద్యార్థులు పాల్గొన్నారని ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు తెలిపారు.వాటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బుచ్చిబాబు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పర్యావరణము పట్ల ప్రేమ కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లోసి సి అర్ టి క్లబ్ ఇంచార్జ్ అధ్యాపకులు రాదారి నాగరాజు అధ్యాపకులు పాల్గొన్నారు. సందర్భంగా వారు తయారు చేసిన గణేష్ ప్రతిమలతో వారు సెల్ఫీ పాయింట్ లో ఫోటో తీసుకున్నారు. సెల్ఫీ పాయింట్ లో ఫోటో తీసుకొని పర్యావరణ ప్రచారం లో వారు భాగం అవుతరని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బుచ్చిబాబు తెలిపారు.

## మట్టి గణపతి తయారీపై విద్యార్థులకు అవగాహన



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**

మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ఉద్దేశంతో కుకునూరుపల్లి మండలం తిప్పారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మట్టి గణపతి తయారీపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.పిఓపి తో తయారుచేసిన వినాయకల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని మట్టితో చేసిన వినాయకులనే తయారుచేసి పూజించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**వెల్దుర్తి, మేజర్ న్యూస్...**

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఓ వరమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెల్లూరు గ్రామానికి చెందిన బబ్బురి సత్యనారాయణ గౌడ్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 12వేల విలువ గల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ అని , నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 69వ ఎస్ జి ఎఫ్ క్రీడల నిర్వహణ

వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.

వట్టిపల్లి మండలంలోని మరవెల్లి ఉన్నత పాఠశాలలో ,25 ,26వ తేదీలలో ,అండర్ 14 సంవత్సరాల నుండి, 17 సంవత్సరాలలోపు విద్యార్థిని విద్యార్థులకు, ఆటల పోటీలునిర్వహించినారు. మండలంలో గల ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోవింద్ రెడ్డి తోపాటు, వివిధ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏరాల్పట్లను సమీక్షించిన ఎమ్మెల్యే...

పటాన్ చేరు మేజర్ న్యూస్



వినాయక చవితి పురస్కరించుకొని పటాన్ చేరు పట్టణంలోని సాకి చెరువులో చేపడుతున్న నిమజ్జన, ఏర్పాట్లను, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజల సురక్షిత నిమజ్జనానికి ,సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులకు, ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.చెరువులు, కుంటల వద్ద లైటింగ్ ,భారీ కేట్లు ఏర్పాటు చేయాలని, ఆయన సూచించారు.పోలీస్, రెవెన్యూ, జిహెచ్ఎంసి,మున్సిపల్ శాఖలతో సమన్వయం కల్పించాలని ఆయన ఆదేశించారు.ప్రత్యేక బృందాలుగా నియమించి భద్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలు శాంతియుతంగా నిమజ్జనం పూర్తి చేసుకునేలా ఏర్పాట్లు, చేయాలని ఆయన సూచించారు.గజ ఈతగాళ్లు, క్రేన్లు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## సాంఘిక సంక్షేమ హాస్టల్ ను సందర్శించిన, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఐఏఎస్.

వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.



వట్టిపల్లి మండలం దేవునూర్ లో గల సాంఘిక సంక్షేమ వసతి గృహం నందు గల విద్యార్థులకు రకరకాల సమస్యలు తలెత్తిన విషయం తెలిసినదే. పిల్లలు ఆకలికి తట్టుకోలేక బాధపడుతున్న సంగతి ఇతర వసతుల విషయంలో బాధపడుతున్న సంగతి వివిధ పత్రికల ద్వారా ఉన్నత అధికారులకు చేరిన సందర్భమున, మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఐఏఎస్ గారు హాస్టల్ను పరిశీలించినారు .హాస్టల్ విద్యార్థుల తౌమాట్లాడి, సమస్యలను తెలుసుకున్నారు. ఒక వారం రోజులలో అన్ని సమస్యలు తీర్చేటట్లు చర్యలు తీసుకుంటామని, అన్ని వసతులు కల్పిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చినారు. వసతి ఏర్పాటు చేసినారు .వెంటనే కొత్త వంట మనిషిని ,వాచ్మెన్ ను నియమించినారు . వార్డెన్ నుఅతి త్వరలో నియమిస్తామన్నారు. ఇందుకుగాను విద్యార్థిని విద్యార్థులు ,తల్లిదండ్రులు డిప్యూటీ కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తో పాటు ,ఎంపీడీవో అంజయ్య ఎమ్మార్వో చంద్రశేఖర్ ఎంపీ ఓ కాజా నస్రీన్ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మట్టి గణేశులను ప్రతిష్టిద్దాం




జిన్నారం మేజర్ న్యూస్:

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసినట్లు జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కె. ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం బొల్లారం మున్సిపాలిటీ, బాచుపల్లి పరిధిలో విద్యార్థులతో కలిసి పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులై మట్టి వినాయకులను ప్రతిష్టించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. బొల్లారం నుంచి బాచుపల్లి శివారు వరకు విద్యార్థులు, యాజమాన్యం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు పర్యావరణ పరిరక్షణను సూచిస్తూ దాదాపు 200 మట్టి గణేశు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన విగ్రహాలనే పూజించాలని సూచించారు. హానికారకమైన కెమికల్ రంగులతో చేసిన గణపతులను నిషేధించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారుచేసిన విగ్రహాల వలన నీళు కలుషితమై ఎన్నో జీవరాసులు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాయ్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్, డైరెక్టర్ స్మిత భోగరాజు, ప్రిన్సిపల్ ఎస్. దాక్షాయని, ఉపాధ్యాయ బృందం, స్వప్న రెడ్డి, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన....ఇస్నాపూర్ కమిషనర్....

పటాన్ చేరు మేజర్ న్యూస్



ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల పదవి బాధ్యతలు,చేపట్టిన వెంకట కిషన్ రావు మంగళవారం పటాన్ చేరు శాసనసభ్యులు, గూడెం మహిపాల్ రెడ్డి – నీ–కలిశారు.నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని గ్రామాల ప్రజలకు నిరంతరం అందుబాటులో, ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని, ఆయన తెలిపారు.ఇస్నాపూర్ మున్సిపల్ పనులపై చర్చ జరిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కమిషనర్ కు సూచనలు చేశారు.మున్సిపల్ పరిధిలో శుభ్రత రహదారులు త్రాగునీరు వంటి అంశాలపై భేటీ అయ్యామని ఆయన తెలిపారు.

## వినాయకచవితి పండుగ మట్టి వినాయకుని పంపిణీ

రామచంద్రపురం మేజర్ న్యూస్

వినాయకచవితి సందర్భంగా రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ద్వారా మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.వారితో ఎస్ఎస్ కేశవులు,కాంగ్రెస్ నాయకులు మావిన్ గౌడ్,ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్,పీటర్,ఎల్వర్తి మల్లేశం,రాజేష్,సామ్రాట్,మల్లేష్, శ్రీనివాస్, హన్మంతు, రమేష్, రఫీ, నాయుడు, కాలనీ వాసులు వీర్శెట్టి,నరేంద్ర బాబు,లక్ష్మణ్ యాదవ్,ప్రసాద్ తదితరులు.



## వ్యవసాయ అధికారుల అండతో ఎక్కువ రేట్లకు యూరియా అమ్ముతున్న ఫర్టిలైజర్స్

### ఫర్టిలైజర్ తో కుమ్ముక్కయి రైతుల పాలిట శాపంగా మారిన వ్యవసాయ అధికారులు



పుల్కల్ మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని పర్టిలైజర్స్ షాపుల యజమానులు కల్తీ మందులతో పాటు ఎక్కువ రేట్లకు యూరియా , డిఏపి మందులు వ్యవసాయ అధికారుల అండతో అమ్ముతున్నారని రైతులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు గ్రామంలోని రైతులు ఇదివరకే రెండుసార్లు సాయిరాం పర్టిలేజర్ పై ఫిర్యాదు చేసిన వ్యవసాయ అధికారి ఏడి తూతూమంత్రంగా తనిఖీ చేసి నోటీసులు ఇవ్వడం జరిగింది ఫిర్యాదు చేసిన రైతులకి వ్యవసాయ అధికారులు దబాయింపు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ యజమానులతో కొమ్ముకై ఇప్పటివరకు మండల కేంద్రంలోని పర్టిలేజర్స్ పై ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం ఇందుకు బలం చేకూరుస్తుంది సూర్య వరుస కథనాలు రాసిన నామమాత్రంగా స్పందించి ఫెర్టిలైజర్స్ యజమానులతో మాట్లాడు కోవడం వలన రైతుల నోట్లో మట్టి కొడుతున్న ఎక్కువ రేట్లకు అమ్ముతున్న వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదు ఎన్నిసార్లు లక్ష్మీ వెంకటేశ్వర, సాయిరాం ఫర్టిలైజర్స్ పై రైతులు ఫిర్యాదు చేసిన ఏడి వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రైతులకు ఆమె స్వయంగా అట్లనే ఉంటది ఇట్లనే ఉంటది అని నచ్చ చెప్పడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సాయిరాం పర్టీ లేజర్ వద్ద మంగళవారం ఉదయం యూరియా సంచులపై 40 రూపాయలు ఎక్కువ తీసుకోవడం పట్ల రైతులు భారీ ఎత్తున ధర్నా నిర్వహించాను పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు నచ్చుజెప్పి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులకు చెప్పుతామని అనడంతో రైతులు శాంతించారు ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు జిల్లా స్థాయిలో వేరే వారిని మండల కేంద్రం పుల్కల్ లోని పర్టిలేజర్ పై చర్యలు తీసుకొని రైతులకు మేలు చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

# మున్సిపల్ కార్మికుల జీతాలను తక్షణమే ఇవ్వాలి

## ధర్నాకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాన్ని తక్షణమే ఇవ్వాలని ఇతర రకాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పార్టీ గారు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కోఆప్షన్ నెంబర్ కోడూరు అంజయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లిగుండ్ల వీరేశం చౌదరి ప్రకాష్ ,మోబిన్, సత్యనారాయణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గౌడ్ మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య శ్రీనివాస్ నర్సింలు గణేష్ మల్లేష్ నగేష్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలి




**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని అలాగే ఈ సంవత్సరం జర్కిన్ తక్షణమే ఇవ్వాలని, సబ్బులు బట్టలు నూనెలు తవ్వాలలు పరికరాలను కార్మికులకు అందజేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కమీషనర్ శివాజీ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తన వంతు పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కార్మికులు వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు, చాలీచాలని జీతాలతో జీవితం సాగిస్తున్న కార్మికులు సకాలంలో జీతాలు రావడం లేదు అన్నారు పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి సరుకులు కొనుక్కోవలసిన పరిస్థితి వస్తుందన్నారు అదేవిధంగా వర్షాకాలంలో ప్రతి సంవత్సరం జర్కిన్ ఇచ్చి ఆనవాయితీ ఉంది. వానకాలంలో ఇంకా ఇప్పుడు జరిగింది ఇవ్వలేదు తక్షణమే జర్కిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సబ్బులు నూనెలు బట్టలు టవ్వాళాలు పరికరాలు పెండింగ్లో ఉన్నాయి. అనేక సంవత్సరాలు పనిచేస్తున్న కార్మికులకు మున్సిపల్ ఆఫీస్ నుండి గుర్తింపు కార్డులు లేవు అన్నారు. మున్సిపల్ కార్మికులకు అందరికీ తక్షణమే గుర్తింపు కార్డు ఇచ్చి ప్రతి ఒక్క కార్మికునికి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గౌడ్ మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య, శ్రీనివాస్, నర్సింలు సిహెచ్ మల్లేష్ ,రవికుమార్, యాదయ్య గణేష్ నగేష్ రుక్కమ్మ లక్ష్మి సంతోష దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయకుడినే పూజిద్దామని ప్రతిజ్ఞ చేద్దాం

**అందోల్ మేజర్ న్యూస్:**



అందోల్ జోగిపేట మున్సిపల్ 17 వ వార్డులో వినాయక చవితి పండగ సందర్భంగా మంగళవారం స్థానిక ముదిరాజ్ సంఘ భవనంలో మట్టి గణపతిలను మాజీ వార్డు సభ్యుడు ఆకుల చిట్టిబాబు పంపిణీ చేశారు. ప్రతి ఇంటిఇంటికి మట్టితో చేసిన గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఏ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే పూజించాలన్నారు. ప్రతి ఒక్కరం సిద్ధివినాయకుడి పూజకు మట్టి గణపతిని పూజిద్దామన్న ప్రతిన బూనుదామని. పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదం పాటిద్దామన్నారు. ఈ సంధర్బంగా వార్డు ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేసారు. మున్సిపల్ వార్డు ఇంచార్జి ప్రసాద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నానో యూరియాతో పర్యావరణానికి ప్రయోజనం:

**శివప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి.**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

నానో యూరియా %-% రైతు మిత్రుడు, పర్యావరణ సంరక్షకుడు అని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ, ఇఫ్కో ఆధ్వర్యంలో మంగళవారం చౌటుకూరు మండల కేంద్రం లోని రైతులతో నానో యూరియా వినియోగంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న నానో యూరియా రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఇఫ్కో ఆధ్వర్యంలో నానో యూరియా తయారు చేసి రైతులకు అందుబాటులో ఉంచుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి, రైతులు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.నానో యూరియా ప్రస్తుతం రైతుల జీవితాలను మార్చే సాంకేతిక ఆవిష్కరణగా నిలుస్తోంది అన్నారు. నానో టెక్నాలజీ ఆధారంగా తయారైన ఈ ఎరువు వాడకం వల్ల పంట దిగుబడులు పెరుగుతాయి, భూమి సారవంతం అవుతుందన్నారు., రైతుల ఖర్చులు తగ్గుతాయి అన్నారు.నానో యూరియా అనేది యూరియాను నానో టెక్నాలజీ ద్వారా ద్రవరూపంలో తయారు చేసిన ఎరువు. సాధారణ యూరియా, నానో స్థాయిలో (20%-%50 నానోమీటర్ల పరిమాణం) మార్చి, స్ప్రే రూపంలో వాడేలా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు


# ఉదయం వాకింగ్ చేస్తుండగా చైన్ దోపిడి

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని, ముత్తంగి గ్రామానికి చెందిన, నల్లమాటి రంగారావు రోజు మాదిరిగా ,ఉదయం వాకింగ్ వెళ్లి, వస్తుండగా ముత్తంగి చర్చి వైపు నుండి ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ వైపు వెళ్తుండగా, మార్గమధ్యలో మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు, వచ్చి అతని ముందు బైకు ఆపి, అందులో ఒక వ్యక్తి, పూజ ఆసుపత్రి, కిదర్ హై , అని అడగగా నాకు తెలియదు అని రంగారావు సమాధానం చెప్పారు. ఆ ఇద్దరు వ్యక్తులు అక్కడి నుండి ముందుకు వెళ్లి రంగారావు, కొద్ది దూరం రాగానే ఒకరు బైక్ దిగి, అతని మెడలో ధరించిన రెండున్నర తులాల బంగారు చైన్ లాక్కొని సంగారెడ్డి వైపు, బైక్ పై వెళ్లిపోయారు. అరుస్తూ సహాయం కోరిన, బాధితుడు, స్థానికులు వెంటపడే లోపే పరారైన దుండగులు,సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఐసిఎన్ ఇండియా నాచురల్ బాడీ బిల్డింగ్ పోటీలలో తృతీయ స్థానం దక్కించుకున్న సాయికుమార్

**పటాన్ చెరు మేజర్ న్యూస్....**



ఐసిఎన్ ఇండియా నాచురల్ బాడీ బిల్డింగ్ పోటీలలో లుకలాపు సాయికుమార్ తృతీయ స్థానం దక్కించుకుని, పటాన్ చెరు పట్టణానికి వన్నెతెచ్చారు. ఈ సందర్భంగా సాయికుమార్ మంగళవారం మాట్లాడుతూ... ఐసిఎన్ ఇండియా నాచురల్ బాడీ బిల్డింగ్ నిర్వహించిన పోటీలలో మొత్తం వెయ్యి మంది క్రీడాకారులు పాల్గొన్నారు. హైదరాబాదు నగరం క్రీడాకారులతోపాటు వివిధ రాష్ట్రాల నుండి సైతం క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. సంవత్సరానికి ఒకసారి నిర్వహించే ఈ పోటీలు ఆదివారం శంషాబాద్ లో జరిగాయి. వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ తో పాటు తదితర అంశాలలో పోటీలు నిర్వహించారు. మెన్స్ బాడీ బిల్డింగ్ లో సుమారు 30 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. మెన్స్ బాడీ బిల్డింగ్ ఈవెంట్లో పోటీపడిన తనకు మూడవ స్థానం దక్కిందని తెలిపారు. బీరంగూడ కు చెందిన వ్యాయాంశాల జిమ్ నుండి ఈ పోటీలకు హాజరయ్యానని తెలిపారు. తన కోచ్ భాస్కర్ నేతృత్వంలో 90 రోజులపాటు కఠిన శిక్షణ తీసుకోగా, బాడీ బిల్డింగ్ పోటీలలో మూడవ స్థానం దక్కిందన్నారు. ఈ అరుదైన గౌరవం దక్కేలా శిక్షణ ఇచ్చిన తన కోచ్ భాస్కర్ కు సాయికుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువత గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు




**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:** యువత గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామ కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి, ఉపాధ్యాయులు, సిద్దిపేట షీ టీం బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుళ్లు రజని, మమత, కానిస్టేబుల్ లో లక్ష్మీనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్యాలయం పై ఏసీబీ దాడులు

## లంచం తీసుకుంటూ పట్టుబడిన ఈసీ పరుశరాములు....



**మద్దూర్/మేజర్ న్యూస్....** మద్దూర్ మండల కేంద్రంలోని జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం పై మంగళవారం మధ్యాహ్నం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. కార్యాలయంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ గా పని చేస్తున్న బండ కింది పరుశరాములు తన క్రింది ఉద్యోగి వద్ద ఫైళ్ల చెక్ కొలతలను ఆన్లైన్ లో ధ్రువీకరించడం కోసం తో పాటు బిల్లులు ఆమోదం కోసం ఉన్నతాధికారులకు ఫైల్ లను పంపేందుకు 11,500 డిమాండ్ చేశారు. కింది స్థాయి ఉద్యోగి తన వద్ద అంత డబ్బు లేదని కొంచెం తక్కువగా తీసుకోవాలని అడిగిన వినకపోవడంతో ఆ ఉద్యోగి ఈనెల 25న ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ మెదక్ రేంజ్ డిఎస్పి సుదర్శన్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు ఉపాధి హామీ పథకం కార్యాలయం తో పాటు పరుశరాములు స్వగ్రామమైన చేర్యాల మండలంలోని శభాష్ గూడెంలో అతని ఇంట్లో దాడులు నిర్వహించారు. కింది స్థాయి ఉద్యోగి నుండి 11,500 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు ఈసీ పరుశరాములు పట్టు పడడం జరిగింది. పరశురాములు వద్ద ఏసీబీ అధికారులు నగదును స్వాధీనం చేసుకొని పరశురాములను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి సుదర్శన్ తెలిపారు.

## టోకెన్లు ఒక గ్రామంలో యూరియా పంపిణీ మరొక గ్రామంలో

# తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు



**మద్దూరు/మేజర్ న్యూస్.....** గత కొన్ని రోజులుగా యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు యూరియా పంపిణీ కోసం నాన ఆంక్షలు పెడుతూ యూరియా పంపిణీ చేస్తున్నారు. రైతులకు మంగళవారం మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు టోకెన్ల పంపిణీ చేసి, మర్మాముల గ్రామంలో ని ఆగ్రోస్ లో యూరియా పంపిణీ చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఇప్పటికే యూరియా కోసం హరిగోస పడుతున్న రైతులు టోకెన్లు ఒకచోట బస్తాలు మరొక గ్రామానికి వెళ్లి తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. టోకెన్ల కోసం గంటల తరబడి నిరీక్షణ చేసిన రైతులు యూరియా బస్తాల కోసం మరికొన్ని గంటలు వేచి చూడాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయి. అధికారుల తీరుపై బస్తాల కోసం వచ్చిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ వస్తాయని కూడా ఊహించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా రైతులకు సరిపడా యూరియాను అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.



# ఉద్యాన శాఖ పథకాలకు రైతులు దరఖాస్తులు చేసుకోండి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు పండ్లు, కూరగాయలు సాగు పథకాలు, మల్చింగ్, డ్రిప్ సేద్యం (బిందు తుంపర్)పై రాయితీలు అందుబాటులో ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% రాయితీ, ఓసీ, బీసీ రైతులకు 50% రాయితీ లభిస్తుందని డివిజనల్ ఉద్యాన శాఖ అధికారి శైలజ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలు, ఫారం ఫెన్సింగ్, బ్యాక్ హౌస్ పథకాలకూ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వివరించారు.వివరాలకు: శైలజ (డివిజనల్ అధికారి) : 877714 254 రవీందర్ (విస్తరణ అధికారి): 96033 08250 రైతులు మండల రైతు వేదికలలో మంగళవారం, ప్రజావాణి సమావేశాలలో సోమవారం కూడా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## గాలయ్యకు నివాళులర్పించిన మంత్రి దామోదర

**అందోల్ మేజర్ న్యూస్:**



మాజీ సర్పంచ్ , దివంగత కాంగ్రెస్ నేత డాకూరి గాలయ్య 35 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో గాలయ్య చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో DCCB డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు చిట్టిబాబు, సురేందర్ గౌడ్, నాగరాజు,ప్రవీణ్ , దుర్గేష్ , శంకర్, నాయకులు వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సీజ్ చేసిన ట్రాక్టర్ స్టేషన్ తరలింపు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో ఓ ట్రాక్టర్ ఆర్టిఏ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రత్నాపూర్ కు చెందిన బాలు టాక్టర్ ను ట్రాన్స్ పోర్ట్ శాఖ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ బొల్లారంలో తనిఖీలు చేస్తుండగా ఆధీనంలోకి తీసుకున్నారు. గత ఆరు సంవత్సరాలుగా టాక్స్ కట్టకుండా ట్రాక్టర్ను కమర్షియల్ పనుల నిమిత్తం వాడుతున్నారని అధికారులు గుర్తించారు. వెంటనే వాహన తనిఖీ రిపోర్టుతో ట్రాక్టర్ను సీజ్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ తరలించారు. వ్యవసాయ పనుల నిమిత్తం ప్రభుత్వం స్కీం ద్వారా రైతులకు అందించిన ట్రాక్టర్ ను ఇతర వాటికి వాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు.

## కాంగ్రెస్ పార్టీ కి పలువురు రాజీనామా

**మేజర్ న్యూస్, నంగునూరు: -**

నంగునూరు కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల ఉపాధ్యక్షులు గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం సాయి శ్యామ్ తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు చక్రధర్ గౌడ్ నంగునూరు మండలానికి తన సొంత డబ్బులు 20 లక్షలు ఖర్చు పెట్టారని చెప్పారు.అంతటి ప్రజా నాయకుని పై కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధి కోసం పని చేసే కార్యకర్తలకు సముచిత స్థానం లేదు అని అన్నారు,తమ భవిష్యత్తు కార్యాచరణ త్వరలో మీడియా ద్వారా ప్రకటిస్తామని అన్నారు.



# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల పరిధిలోని రామ్ రెడ్డి పేట్ గ్రామంలో మంగళవారం నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకువెళ్లి పార్టీని బలపరిచి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏ ఒక్క భవనాలను కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అవన్నీ ఇప్పుడు పనికి రాకుండా పోయాయని ప్రభుత్వ కార్యాలయాలు కానీ ప్రభుత్వ స్కూళ్లు కానీ ఆసుపత్రులను కానీ ఏ ఒక్కటిని కూడా చిన్నచిన్న మరమ్మత్తులను కూడా చేయాని దుర్మార్గపు పాలనను గత ప్రభుత్వం చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఒకటిన్నర సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండలం ఎంపీడీవో సంగ్రామ్ మండల ఏఈ, మరియు మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి మాజీ ఎంపిటిసి లు లింగారెడ్డి, కృష్ణ మాజీ సర్పంచులు రఘుపతి రెడ్డి, భూమేష్ మాజీ ఎంపీపీ మల్లేశం మాజీ ఉప సర్పంచ్ జింకల వెంకటేశం, యువ నాయకులు ప్రవీణ్ గౌడ్ సుదర్శన్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్, రాపర్తి రవి శంకర్ గ్రామ పెద్దలు, మరియు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని మున్సిపలిటి కార్యాలయంలో మంగళవారం ఖేడ్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వారికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని రక్షించడానికి ఎంతో తోడ్పడిన వాళ్ళమవుతామని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని రక్షించాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి మాజీ కౌన్సిలర్ లు హనుమాన్లు, రామకృష్ణ గోపి సెట్ తదితరులు పాల్గొన్నారు

## గణపతి ఆకారంలో విద్యార్థులు

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :**



వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని తాటిపల్లి గ్రామ శివారులో గల యూనైటెడ్ స్కూల్ లో విద్యార్థులు పర్యావరణ హిత మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా గణపతి కాలంలో గణేషున్ని తయారు చేసేలా విద్యార్థులు కూర్చొన్నారు. పర్యావరణహిత గణపతి ప్రతిమలు తయారు చేయడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం తెలిపారు. అనంతరం విద్యార్థులను స్కూల్ అ ధ్యాపక బృందం అభినందించారు.

## సీడ్ బాల్స్ పై విద్యార్థులకు అవగాహన

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ అండ్ ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీడ్ బాల్స్ తయారు చేశారు. అడవుల్లో, నీటి గుంటల్లో వీటిని వేయడం వల్ల చెట్లు పెరుగుతాయని, పక్షులకు, జంతువులకు ఆవాసం ఏర్పడుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రేమావతి, ఉపాధ్యాయులు మొగిలి మాల, చంద్రయ్య, దేవదానం మునీరొద్దీన్, ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు ముత్తు, సాయివంశీ, మహేష్, తిరుమలదేవి, కార్తీక్, గోకుల్, విజయ సుందర్, గజేంద్ర, ప్రకాష్, దినేష్, పవన్, శ్రీకాంత్, కిరణ్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పురపాలక కమిషనర్ ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



మంగళవారం సదశివాపేట పట్టణం లోని పురపాలక సంఘం కార్యాలయం లో నూతనంగా సదశివాపేట పట్టణానికి విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ . శివాజీ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించిన BRS నాయకులు శివరాజ్ పాటిల్ ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ మరియు తాజా మాజీ కౌన్సిల్ సభ్యులు BRS నాయకులు పాల్గొన్నారు...

## 69వ ఎస్ జి ఎఫ్ క్రీడల నిర్వహణ.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని మరవెల్లి ఉన్నత పాఠశాలలో ,25 ,26వ తేదీలలో ,అండర్ 14 సంవత్సరాల నుండి, 17 సంవత్సరాలలోపు విద్యార్థిని విద్యార్థులకు, ఆటల పోటీలునిర్వహించినారు. మండలంలో గల ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోవింద్ రెడ్డి తోపాటు, వివిధ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుకు అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**నిజాంపేట్ మేజర్ న్యూస్**

బినారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన ఈర్ల రామవ్వ కీ సీఎంఆర్ఎఫ్ 24 000 వెయ్యిల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారుకు మంగళవారం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకుడు బలరాం శ్రీనివాస్.తదితరులు పాల్గొన్నారు



## రైతులకు యూరియా తిప్పలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ కేంద్రంలో యూరియా ఎరువుల కోసం మంగళవారం ఉదయం రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్థానికంగా ఉన్న రెండు ఫర్టిలైజర్ షాపుల్లో పెద్ద ఎత్తున రైతులు పడిగాపులు కాశారు. ఆయా గ్రామాల నుంచి రైతులు రావడంతో దుకాణాల ముందు రద్దీ ఏర్పడింది. ఎరువుల కొరత కారణంగా రైతులు ఎక్కువసేపు క్యూల్లో నిలబడి ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకొని సకాలంలో యూరియా సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాబోయే వానాకాలం పంటలు నష్టపోకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

# రైతులను వెంటాడుతున్న యూరియా కష్టాలు..

## -తెల్లారింది మొదలు యూరియా కోసం పడిగాపులు

## -డిమాండ్ కు తగ్గ యూరియా సరఫరా లేకపోవడమే కారణం



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట మండలాలలో రైతులను యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. తెల్లారింది మొదలు పనులన్నీ వదులుకొని రైతులు యూరియా కోసం పరుగులు పెడుతున్నారు. ఇప్పటికే మండలంలో వరి నాట్లు పూర్తవగా మొక్కజొన్నకు రెండోదప యూరియా వేసే సమయం రావడంతో రైతులకు యూరియా అత్యవసరమైంది. దీంతో యూరియాను ఎలాగైనా సంపాదించి పంటను కాపాడుకోవాలని ఉద్దేశంతో రైతులు పొద్దున్నే లేచి కడుపు మాడ్చుకొని మరి వచ్చి బారులు తీరి పడిగాపులు కాస్తున్నారు. సిద్దిపేట రూరల్ మండలంలో 15,459 ఎకరాల్లో పంటలను వేయగా అందుకు 19 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటివరకు కేవలం 613 మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే పంపిణీ చేశారు. నారాయణరావుపేట మండలంలో 12074 ఎకరాలకు 1500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా కేవలం 575 మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే సరపర చేశారు. ఈ మండలాలతో పాటుగా చిన్నకోడూరు, నంగునూరు మండలాలలో సైతం సరిపడా యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది రైతులు వారాల తరబడి తిరుగుతున్న సరిపడ యూరియా దొరకడం గగనంగా మారిందని, పంటలకు యూరియా వేసే తరుణంలో ప్రభుత్వం నిబంధనలు విధించి ఒక రైతుకు ఒక యూరియా బస్తా ఇవ్వడం ఏంటని రైతులు మండిపడుతున్నారు. మండలానికి సరిపడా యూరియా అందించి రైతులు సాగుచేసిన పంటలను కాపాడుకునేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎమ్మార్పీ కన్నా ఎక్కువ డబ్బులు వసూలు..**
యూరియాను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు టోకెన్లను ఇస్తూ పంపిణీ చేస్తుండగా, సదరు షాపుల యజమానులు అసలు దరకన్నా 20,30 రూపాయలు ఎక్కువగా తీసుకుంటూ హమాలీ చార్జి పేరుతో దోపిడీ చేస్తున్నారు. ఒక బస్తా యూరియా ఎమ్మార్పీ ధర 266 రూపాయలు ఉండగా,దాదాపు 300 రూపాయల వరకు ఎక్కువగా వసూలు చేస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారులను వివరణ కోరగా, బస్తా రేటు కన్నా కేవలం పది రూపాయలు మాత్రమే హమాలీ చార్జి తీసుకోవాలని, అంతకుమించి తీసుకున్నట్లు తమ దృష్టికి వస్తే సదరు షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహిళలు సుస్థిర ఆర్థిక స్వావలంబన సాధించాలి




**చేగుంట ::మేజర్ న్యూస్::**
మహిళల పరస్పర సహాయ సహకార పొదుపు మరియు పరపతి సంఘాలలో ఉన్న ప్రతి మహిళ సుస్థిర ఆర్థిక స్వావలంబన సాధించాలని డిఆర్డిఏ అడిషనల్ పి.డి సరస్వతి అన్నారు. మంగళవారం చేగుంట మండల మహిళల పొదుపు, పరపతి సంఘాల 17వ వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో గ్రూపులలో లేని మహిళలు అంటూ ఎవరు ఉండకూడదన్నారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు గల మహిళలల అందరినీ ఆయా గ్రామాలలోని గ్రూపులలో చేర్చాల్సిందేనన్నారు.అదేవిధంగా గ్రామాలలో 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసున్న కిశోర బాలికలతో ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేయాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధ మహిళలతో కూడా గ్రూపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఉన్న దివ్యాంగులందరినీ ఏకం చేసి వారితో కూడా గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మహిళ పొదుపు సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వము అందించే ప్రతి పథకం ను వినియోగించుకొని లబ్ధి పొందాలి అన్నారు. ఆర్థిక పొదుపు వల్ల కుటుంబాలు బాగుపడతాయన్నారు.మహిళల వికాసమే సమాజానికి వెలుగునిస్తుందన్నారు. విద్యా,ఆర్థిక రంగాలలో ఎదిగితే అన్ని రంగాలలో రాణిస్తారన్నారు. మహిళలు తమ పిల్లలందరినీ ఉన్నతంగా చదివించాలన్నారు. సమాజంలోని సంస్కృతి, సంప్రదాయాలను కాపాడవలసింది కూడా ఆయా మహిళలపై ఆధారపడి ఉంటుందన్నారు.సంఘాలు ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు చాలామంది మహిళలు వారి కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కేలా చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో చిన్నారెడ్డి,డి.పి.ఎం లాలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్ని తొలగాలి.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**
విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి సకల కార్యక్రమాలకు ముందు ప్రథమంగా పూజించేది వినాయకుడిని.. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి కోరారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలిగిపోవాలని,ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించాలన్నారు. మట్టి గణపతే మహాగణపతి అన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

## మెదక్ జిల్లా భాజపా నాయకులు



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**
తమపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు నిరంతరం శ్రమించి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మెదక్ జిల్లా భాజపా నూతన కమిటీ నాయకులు అన్నారు. భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు గా శ్రీనివాస్, సంఘసాని సురేష్, రంజిత్ రెడ్డి లను జిల్లా ఉపాధ్యక్షులుగా ఖాజిపేట రాజేందర్, బుచ్చేష్ యాదవ్, నారాయణరెడ్డి, శంకర్ గౌడ్ లను, జిల్లా కార్యదర్శులుగా బిక్షపతి, సత్యనారాయణ గౌడ్, అశోక్ సాదుల్ల లను, జిల్లా కోశాధికారిగా ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సంగీత, కార్యాలయ కార్యదర్శి సాయి నూతన కమిటీ సభ్యులను రఘునందన్ రావు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, బిజెపి నాయకులు రమేష్ యాదవ్, మండల అధ్యక్షుడు నగేష్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్ని తొలగాలి.

**పాపన్నపేట మేజర్ న్యూస్ :**



విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలగాలి సకల కార్యక్రమాలకు ముందు ప్రథమంగా పూజించేది వినాయకుడిని.. వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సమాచార హక్కు చట్టం కార్యకర్త జగదీశ్వర్ కోరారు. వినాయక చవితి సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి దయతో విఘ్నాలు తొలిగిపోవాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించాలన్నారు. మట్టి గణపతే మహాగణపతి అన్నారు.

# విఘ్నేశ్వరుడి రూపంలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన పాపన్నపేటలో ని శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు వినాయక చవితి పురస్కరించుకొని మంగళవారం నాడు పాఠశాల ఆవ రణలో బాలలంతా కలిసి బాల గణేష్ రూపంలో కూర్చుని అందరినీ ఆకట్టుకున్నారు. గణేష్ ఆకారంలో కూర్చుని గణనాయక గణ దక్షాయ పాటపై డాన్స్ చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా కరస్పాండెంట్ నిటలాక్షప్ప, సుమన్, పిఈటి ఉపేంద్ర, కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..



# కౌడిపల్లి బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

## గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీస పురుషోత్తం గ్రామ యూత్ అధ్యక్షులుగా మంగళపర్తి సందీప్ కుమార్



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**
కౌడిపల్లి మండల కేంద్రంలో కౌడిపల్లి బీఆర్ఎస్ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా చిలుముల దుర్గారెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీస పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా సంగప్ప, వడ్ల శేఖర్, అజ్మీర రమేష్, ప్రధాన కార్యదర్శి మాసన్నగారి హరీష్ కుమార్, కోశాధికారిగా పోల నవీన్ కుమార్, సహాయ కార్యదర్శిగా దశరథ్ గౌడ్, యూసుఫ్, ప్రచార కార్యదర్శులుగా డబ్బి ఏసు, మహేష్, గోవిందుపల్లి నర్సింలు, శ్రీకాంత్, నాగరాజు, బిస నర్సింలు మరియు కౌడిపల్లి యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా చిలుముల రాజిరెడ్డి, యూత్ గ్రామ అధ్యక్షులుగా మంగళపర్తి సందీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్ గౌడ్, మహిళా విభాగం గ్రామ అధ్యక్షురాలిగా గొల్ల కొమరమ్మ, ఉపాధ్యక్షురాలుగా సాకలి యాదమ్మ, కార్యదర్శిగా గొర్రె శ్యామల లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని శాలువాలతో నూతన కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ నూతన కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అందరినీ ఏకతాటిపైకి తెచ్చి స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అమలుకాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని కనీసం రైతులకు యూరియా అందివ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం వుంది ఆన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడు రైతులకు కష్టం రానివ్వలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మైపాల్ రెడ్డి, ఎల్లం, రాజు నాయక్, కిషోర్ గౌడ్, ప్రవీణ్ కుమార్, పోల నవీన్ కుమార్ , సందీప్ కుమార్, సత్యం గౌడ్, గౌ రెడ్డి, మోహన్ నాయక్, కాంత రావు, వర్రె సుధాకర్, నాయికోటి శ్యాంసుందర్, సంతోష్ గౌడ్, మర్రి, శ్రీనివాస్, మైబూబ్, ప్రతాప్ గౌడ్, యేసు, బొడ్డు రాజు , రవి సాగర్, ఆంజనేయులు, పోచయ్య, పోచగౌడ్, యాదుల్, మీనాజ్, నవీన్, రవి , మాధవ రెడ్డి, శివరాజ్, రాయగిరి, జగన్ నాయక్ , కుత్బుద్దిన్ , శేఖర్, రాయగిరి గౌడ్, రాములు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెదక్ స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

## పరిసరాల పరిశుభ్రత- స్వచ్ఛమైన తాగునీరు ప్రజారోగ్యం ప్రత్యేక శ్రద్ధ

## జిల్లాలో జంతు జనన నియంత్రణ నిర్వహణ విధానాలు చర్చించిన కలెక్టర్

## మెదక్ మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**
మెదక్ మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతూ జంతు జనన నియంత్రణ చర్యలు చేపడుతూ ప్రజారోగ్యం- స్వచ్ఛమైన తాగునీరు పరిసరాల పరిశుభ్రతపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించి న కలెక్టర్ జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. జంతు జనన నియంత్రణ కోసం చేపడుతున్న ఆపరేషన్ ల గురించి అడిగి తెలుసుకున్నారు.
అనంతరం మున్సిపాలిటీలో పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రతలో భాగంగా. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి శానిటేషన్ సిబ్బందికి అందించాలని మెదక్ మున్సిపాలిటీ స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని వార్డు ల వారీగా పట్టణ ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి నివృత్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. పరిసరాల పరిశుభ్రత- స్వచ్ఛమైన తాగునీరు ప్రజారోగ్యం అంశాలను ప్రధాన ఏజెండాగా చేసుకుని ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు దోమలు పుట్టకుండా కుట్టకుండా దోమల లార్వాలను సమూలంగా నిర్మించేందుకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ చేయాలని ఫాగింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని కాలానుగుణ వ్యాధులను సమూలంగా నిర్మూలించేందుకు పట్టణ ప్రజలు ప్రజారోగ్య, మున్సిపాలిటీ అధికారులకు సహకరించాలన్నారు. మెదక్ పట్టణంలో వ్యాపారులు ఇష్టమైన రీతిలో చెత్తను ఎక్కడ బడితే అక్కడ పార వేయకుండా కట్టుదిట్టమైన క్రమశిక్షణ చర్యలు చేపడుతూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం తగదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



సీజనల్ వ్యాధుల పై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళ వారం ఆయన పాపన్న పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అన్ని రికార్డులు, వార్డులు పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు పని చేయాలని చెప్పారు.అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులతో మర్యాదగా మెలుగుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు .సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా. జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**
జిల్లాలో సహా రాబోయే కొన్ని రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. వర్షాలు కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తక్కువ ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరువులు వంటి నీటమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, . మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే సమాచారం పై వెంటనే స్పందించాలని ఆయన ఆదేశించారు. సహాయక చర్యల కోసం తహసీల్దార్లు, ఎమర్జెన్సీ టీములు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాతావరణ శాఖ ముందస్తు ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలి

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**
విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని గెలుపోటములను సమానంగా తీసుకొవాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు.మంగళవారం పెద్దశంకరంపేటలో నిర్వహించిన ఎసీఎఫ్ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో అండర్ 13, అంటే 5 17 విభాగాల్లోని విజేతలకు ఆయన బహుమతుల అందించారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ అంచలంచెలుగా ఎదగాలన్నారు. ఓడిన వారు కుంగిపోకుండా విజయం సాధించేందుకు ప్రయత్నించాలన్నారు. గెలిచినవారు అక్కడితో ఆగిపోకుండా ఉన్నత స్థాయికి వెళ్లేలా అదే స్ఫూర్తి కొనసాగించాలన్నారు. జిల్లాలో ఎకడలేని విధంగా ఇక్కడ పెద్దఎత్తున క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.వెంకటేశం, కా%శీ% ప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శేఖర్ శిరీష బి శ్రీనివాస్ మారుతి కుమార్ ప్రసన్నకుమార్ గోపి నందయ్యగారి శ్రీనివాస్ ఆనంద్ అశోక్ రెడ్డి ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు. ఎ



# యూరియాకు గుళికల మెలిక

**-ఫర్టిలైజర్ డీలర్ల ఇష్టారాజ్యం**
**-యూరియాతోపాటు గులకలు తీసుకోవాలని డిమాండ్**
**-యూరియా స్టాక్ ఉన్న లేదంటు సాకులు**
**-ఇబ్బందులు పడుతున్న రైతులు**
**-పట్టించుకోని అధికారులు**

**టేక్మాల్: సూర్య మేజర్ న్యూస్**

ఫర్టిలైజర్ డీలర్లు ఇస్టారాజ్యాంగం వ్యవహరిస్తూ రైతుల జీవితాలతో చెలగాటలాడుతున్నారు. వారు చెప్పినట్టుగా ఇచ్చిన వస్తువు తీసుకుంటేనే అడిగింది ఇస్తామంటు యూరియా కోసం ముప్పు తిప్పలు పెడుతున్నారు. యూరియా కావాలంటే దానికి తోడు అవసరం లేకున్నా ఏదైనా గుళికలు కానీ, ఇతర పిచికారి మందులు తీసుకుంటేనే యూరియా ఇస్తాం అని చెబుతున్నారు. యూరియా ప్రభుత్వం నిబంధన ప్రకారం రూ. 264 రూపాయలకు అమ్మాల్సి ఉండగా షార్టేజ్ అంటూ అదును చూసుకొని రూ. 300కు పైగా విక్రయిస్తున్నారు. చిట్టి మాత్రం నిర్ణీత ధరలు వాస్తు డబ్బులు మాత్రం అధికంగా తీసుకుంటున్నారని రైతులు చెబుతున్నారు. టేక్మాల్ బస్టాండ్ లోని ఫర్టిలైజర్ యాజమాని షాపులో కాకుండా వేరే వాళ్ల ఇంట్లో యూరియా ఉంచి రూ. 400వరకు అమ్ముతున్నట్లు రైతులు చెబుతున్నారు. కేవలం యూరియా మాత్రమే కావాలని అడిగితే షాపు దరిదాపుల్లోకి కూడా రానివ్వడం లేదనీ రైతులు మండిపడుతున్నారు. దుకాణాలలో యూరియా కనిపిస్తునే ఉన్న వాటికి తోడు అత్యధిక ధరలు అయినా వారికి లాభాన్ని చేకూర్చే గుళికలు, ఇతర మందులు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులు యూరియా కోసం గత్యంతరం లేక అధిక ధరలు వెచ్చించి గుళికలు తీసుకుంటున్నట్లు వాపోతున్నారు. మండల కేంద్రమైన టేక్మాల్ లోని అన్ని ఫర్టిలైజర్ లలో ఇదే తంతు కొనసాగుతుంది. గుళికలు వద్దని చెప్పామంటే యూరియా లేదంటూ పంపిస్తున్నారని, బలవంతంగా అవసరం లేని మందులను అంటగడుతూ డబ్బులు కాజే స్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా వ్యవహారం అధికారుల కనుసన్నల్లోని సాగుతుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని రైతులకు అవసరమైన వస్తువు మాత్రమే తీసుకునేలా చర్యలు తీసుకుంటూ, యూరియా కేవలం నిర్ణీత ధరకు మాత్రమే ఇప్పించేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

## చల్మెడలో జానపద పాట చిత్రీకరణ..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో జానపద పాట చిత్రీకరించారు. రచయిత, డైరెక్టర్ నాగం పరశురాం మాట్లాడుతూ.. నేటి కాలంలో భార్యాభర్తలు వారి మధ్య ప్రేమానురాగాలను ఈ పాట రూపంలో చిత్రీకరించడం జరిగిందన్నారు. టెక్నాలజీ పెరిగిన కొలది ప్రేమలు తగ్గిపోతున్నాయని భర్త అవిటివాడు అయితే భార్యాపడే ఆవేదన ఈ పాటలో చిత్రీకరించడం జరిగింది. కార్యక్రమం ప్రొడ్యూసర్ సౌజన్య, కెమెరామెన్ శివ వెలుపుల, హీరోయిన్ లాస్య, హీరో సురేష్ బాబు ఉన్నారు.

## సంగారెడ్డిలో పోలీసులకు ఆధునిక టెక్నాలజీ బూస్ట్

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**



సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ మరింత ఆధునిక సాంకేతిక పరికరాలతో ముందడుగు వేసింది. నేరస్తుల గుర్తింపు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐరిస్ స్కాన్ మిషన్‌ను మంగళవారం డీఎస్పీ సత్తయ్య గౌడ్ ప్రత్యక్షంగా పరిశీలించారు. సాధారణంగా నేరగాళ్లను పట్టుకున్నప్పుడు వారి వివరాలు నిర్ధారించడం కొంత సమయం పడుతుందని అధికారులు చెబుతుంటారు. అయితే ఈ కొత్త యంత్రంతో కేవలం కొన్ని క్షణాల్లోనే నేరస్థుడి పూర్తి వివరాలు బయటపడతాయి. కళ్లలోని ఐరిస్ ద్వారా గుర్తింపు తీసే ఈ సాంకేతికతతో పోలీసులు మరింత వేగంగా కేసులను దర్యాప్తు చేయగలరని డీఎస్పీ తెలిపారు. "టెక్నాలజీ ఆధారంగా నేరాల నియంత్రణలో ఇది పెద్ద సహాయంగా మారుతుంది" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ రమేష్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## బుదేరా మహిళా డిగ్రీ పీజీ కళాశాలను మోడల్ తీర్చిదిద్దాలి

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని బుధేరా గ్రామంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ , పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, బుదేరా విద్యాసంస్థ ప్రాధాన్యంపై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఈ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, హాస్టల్లో వసతి సదుపాయాల పెంపు, డార్మెటరీ సౌకర్యాలు, డైనింగ్ హాల్ విస్తరణ, నూతన కిచెన్ పరికరాలు, ల్యాబ్ సామగ్రి వంటి అవసరాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఈ టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బిఈఈ రవి కుమార్ , రెవిన్యూ , పోలీస్ , వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వారియర్స్ కరాటే ప్రతిభ.




**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

హైదరాబాద్ బోడుప్పల్‌లో జరిగిన నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో సంగారెడ్డికి చెందిన వారియర్స్ కరాటే ఇంటర్నేషనల్ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచింది. మంగళవారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాండ్‌మాస్టర్ బాలేశ్వర్ విజేతలను అభినందించారు. కమిటీ విభాగంలో రాంచరన్, అభిరాం, ఆకాష్ బంగారు పతకాలు సాధించగా, రుత్విక్, ఆన్స్ రజత పతకాలు, ఆదిత్య, శివలు కాంస్య పతకాలు గెలుచుకున్నారు. 14 ఏళ్ల విభాగంలో ఆకాష్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నాడు.

## మొక్కలు నాటి సంరక్షించాలి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

వనమహోత్సవం లో భాగంగా పట్టణంలోని 31, 32వ వార్డుల్లో మంగళవారం మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని సూచించారు. పండ్ల, పూల మొక్కలను ప్రతి ఇంటి ముందు నాటుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామప్ప పాల్గొన్నారు.



## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం దాత అవుసూల వెంకటేశం,ఆరోగ్యమే మహాభాగ్యం రామాయంపేట లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను గ్రామ ప్రజలందరూ అందించమన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, ఆరోగ్యమే మహాభాగ్యం రామాయంపేట లైన్స్ క్లబ్ సభ్యులు జీడి తిరుపతి గౌడ్, బూరుగుపల్లి శివకుమార్,జిపి స్వామి,లాయర్ భూపతి, సిద్ధరాంరెడ్డి,అజ్గర్,నాయిని వెంకటేశం, చీకోటి వెంకటేశం, జీడి రాములు గౌడ్,పన్యాల వెంకటరెడ్డి,శివ,చంద్రకాంత్ గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఖాళీల భర్తీకి ఆహ్వానం

**- కేజీబీవీ ప్రత్యేక అధికారిని స్వయంప్రభ**

**రేగోడు మేజర్ న్యూస్:**

ఖాళీల భర్తీకి కేజీబీవీ పాఠశాల- జూనియర్ కాలేజీలో అర్హత గల మహిళల అభ్యర్థులు రేగోడు కేజీబీవీ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారిని స్వయంప్రభ తెలిపారు. ఆమె మాట్లాడుతూ పిజీ- సిఆర్టి అధ్యాపకులు ఫిజిక్స్,కెమిస్ట్రీ, బిఎడ్- పోస్ట్ గ్రాడ్యుయేట్, సంబంధిత సబ్జెక్టులో బోధన అనుభవం కలవారు, హెడ్ కుక్, పదో తరగతి ఉత్తీర్ణత, అసిస్టెంట్ కుక్, ఏడో తరగతి ఉత్తీర్ణులై పెద్ద మొత్తంలో వంట చేయు అనుభవం కలిగిన మహిళా అభ్యర్థులు ఈనెల31వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు కేజీబీవీ బాలికల విద్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారిని పేర్కొన్నారు.